విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 26,సెప్టెంబర్ 2023

రైతు ప్రభుత్వం కాదు....దగా ప్రభుత్వం

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు...

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో రైతు సమస్యలే పట్టించుకోని విధంగా ప్రభుత్వం మారిందని ఎన్నికలలో రైతుల సమస్యలు తీరుస్తానని జగన్ ప్రగల్భాలు పలికి ఈరోజు ప్రభుత్వం రైతులనే దగా చేసిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు అన్నారు. సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు ఆధ్వర్యంలో సీపీఐ,టీడీపి,సీపీఎం,సీపీఐ ఎం ఎల్ ,జనసేన రాజకీయ పార్టీ ల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైతు సంఘం నియోజవర్గం కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన వహించారు.ఈ సమావేశంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గౌడ్, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ ,సిపిఎం పార్టీ నాయకులు మారుతి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు శేఖర్ ,సిపిఐ ఎంఎల్ నాయకులు చిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గుంతకల్లు నియోజవర్గంలో రైతుల సమస్యలు పట్టించుకునే నాథుడే లేడని అన్నారు.రైతులకు రావలసిన బీమా తదితర సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగా మారిందన్నారు.రైతుల కష్టాలు తెలుసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వాలంటీర్లు ఉన్న లేనట్లేనని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, బీమా వాటిపై భూమి పంట పరిశీలన సమగ్ర నివేదికలు ప్రభుత్వానికి పంపించకుండా రైతులను అన్యాయం చేస్తున్నారన్నారు. గుంతకల్లు మండలంలో 75 వేల ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారని అయితే నాగసముద్రం, ములకలపెంట, మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఈ మూడు చోట్ల వర్షపాతం సూచిక పరికరాలను ఏర్పాటు చేశారు.వర్షపాతం విషయానికి వస్తే ఎక్కడో మూడు చోట్ల వర్షపాతం సూచిక పరికరాన్ని అమర్చి గుంతకల్లు మండలం మొత్తం పై వర్ష పాతం వచ్చినట్టు ప్రభుత్వానికి నివేదికలు పంపించి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. వర్షపాతం సూచిక పరికరాన్ని గుంతకల్లు మండలంలో అన్ని గ్రామాల్లో అమర్చాలని అప్పుడే సమగ్ర నివేదికలు వెల్లడవుతుందని తెలిజేశారు. 75 వేల మంది సాగు చేస్తున్న భూమి రైతులు పట్టాలు బ్యాంకులో పెట్టి రుణాల పొందుతున్నారు. అయితే వాటిని విడిపించుకోవాలంటే పంటలు పండకా నష్టపోతున్నారని ప్రభుత్వం నష్టపరిహారం అందించకుండా తప్పుడు నివేదికలతో రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగానికి స్మార్ట్ మీటర్లు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా విద్యుత్ సంస్కరణ తీసుకొచ్చారన్నారు. అదిక విద్యుత్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు ఇలా అనేక మైన వాటిపై ప్రభుత్వం రైతులపై పెనుబారని వేసి నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలపై ఈనెల 26వ తారీఖున కసాపురం రోడ్ లోని అయ్యప్ప స్వామి గుడి ప్రాంగణం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటీయుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఐ నాయకులు మురళీకృష్ణ ,ఉమర్ భాష ,ఆటో సూరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ ,ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం నాయకులు వేణు ,వినోద్ ,టిడిపి నాయకులు నందీశ్వర్, రాయల రామయ్య ,ఇనైతుల్లా, మల్లికార్జున, సిపిఐ ఎంఎల్ రామాంజనేయులు, జనసేన పార్టీ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి : సీపీఐ నేతలు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం పక్కన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చంద్రబాబు చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేసి తెదేపాపై ఎన్ని కుట్రలు చేసినా బూడిదలో పోసిన పన్నీరవుతాయన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మేము సైతం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మి రంగయ్య , స్వరనాగప్ప ,శివ, నారప్ప రవి, నాగేశ్వర్రెడ్డి, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి ,మండల కన్వీనర్ తోట ఓబులేసు, తెదేపా సీనియర్ నాయకులు వెంకటేష్ ,దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బండి పరుశురాం, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, జిల్లా పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు బెస్త అమర్నాథ్, పార్లమెంట్ టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నాగభూషణం, మైనార్టీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి మహమ్మద్ గౌస్, పార్లమెంట్ వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య, ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎర్రి స్వామి, తెలుగు యువత మండల నాయకులు సురేష్ యాదవ్, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) దశలవారి ఆందోళనల్లో భాగంగా సోమవారం అనంతపురము జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఒకే రంగంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్,పారిశుద్ధ్య కార్మికులని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. స్కూల్ స్వీపర్స్, వాచ్మెన్లని ఫుల్ టైమ్ వర్కర్లగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు జీపీఫ్ ఖాతాలు తెరవాలన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలు కాకుండా ఓపిఎస్ ని అమలు చేయాలన్నారు, ఆప్కాస్లో నెలకొన్న ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమలయ్య, శివకృష్ణ,నాగభూషణ, కుళ్ళాయప్ప, ఎర్రప్ప, మాధవయ్య, అసేన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు కట్టడాన్ని నిలిపివేయండి

- ప్రజా ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోండి
- ఏరియా ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ హరి ప్రసాద్

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రజా ఆరోగ్యాలు కాపాడేందుకు దాతలు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించుకోవడానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. అయితే ప్రభుత్వం వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించింది నిరంతరం ప్రతిరోజు చిన్నారులు, వృద్ధులు ,మహిళలు, గర్భిణీలు, వివిధ రకాల సమస్యలతో రోగులు చికిత్స నిమిత్తం 500 నుండి 1000 మంది వరకు వస్తుంటారని అయితే మున్సిపల్ కమిషనర్ రోగులను దృష్టిలో ఉంచుకోకుండా ప్రభుత్వ సూపర్డెంట్ అధికారి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రి ముందు మరుగుదొడ్లు నిర్మించడం చాలా దారుణమని చుట్టుపక్కల స్థానికులు రోగులు మరుగుదొడ్లు నిర్మించడం తీవ్రంగా తప్పుపడుతున్నారు.అయితే మున్సిపాలిటీ స్థలంలో ఉందని నేను కట్టడం తధ్యమని డాక్టర్లను ప్రశ్నించారు. ఈ విషయంపై హాస్పటల్ సూపర్డెంట్ హరి ప్రసాద్ పై అధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం సోమవారం ఆయన ప్రభుత్వ డాక్టర్ల బృందం,ప్రభుత్వ సిబ్బందితో మరుగుదొడ్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని నిర్మాణ స్థలం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం విలేకరులతో డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ... ప్రజా ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఆలోచనలు మానుకోవాలని మరుగుదొడ్ల నిర్మాణాలు నిలిపివేయాలని అభ్యంతరం వ్యక్తం చేశారు. మరుగుదొడ్డి నిర్మించడం వల్ల ఆసుపత్రిలో ఉన్న రోగులకు చిన్నారులకు మరింత ఎక్కువగా ఇన్ఫెక్షన్ అయ్యే పరిస్థితి ఉందని దీనివల్ల ఉన్నత అధికారులు మరుగుదొడ్డి నిర్మాణాన్ని నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ నిరసనలో ప్రభుత్వ వైద్యులు సుజాత, సురేష్,రామాంజనేయులు,తదితర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను గడువులోపు పరిష్కారించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను పకడ్బందీగా పరిశీలన చేసి నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 417 అర్జీలను స్వీకరించడం జరిగింది. జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీఓ మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆన్సెట్ సిఈఓ కేశవ నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

పాముకాటుపై విద్యార్థి సంఘాల ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలోని కొనకొండ్ల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఫణీంద్ర అనే విద్యార్థి పాఠశాల ఆవరణలో ఆడుతుండగా శుక్రవారం రాత్రి పాము కాటుకి గురై అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ సంఘటన తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపల్ మరియు పాఠశాల సిబ్బంది యొక్క నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి పాముకాటుకు గురయ్యాడని వారు ఆరోపించారు. పాఠశాల యొక్క పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆరోపించారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉన్నత స్థాయి అధికార తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాముకాటుకు గురైన పనింద్రకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు పురుషోత్తం, చిరు, రాము, పృథ్వీ రాజు, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర- రాప్తాడు: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ నెల 30వ తేదీలోగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఏఓ శేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. సంబంధిత ఆర్.బి.కెలో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ కూడా త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు సకాలంలో అందుతాయన్నారు.

తారా స్థాయికి చేరిన విద్యుత్ చార్జీలు

- స్మార్ట్ మీటర్ల బిగింపుతో భారీగా నిలువుదోపిడి
- ఆర్థిక సంక్షోభంలో వినియోగదారులు
- 27 న భారీగా విద్యుత్ ఉద్యమం
- ప్రజలందరూ తరలి రావాలని వామపక్షాల పిలుపు...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం:విద్యుత్ చార్జీల పెరుగుదలను వ్యతిరేకిస్తూ ఈనెల 27 న పాతఊరు పవర్ స్టేషన్ వద్ద భారీ ఎత్తున ఉద్యమ కార్యక్రమానికి వినియోగదారులందరూ తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు.ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ గణేనాయక్ భవన్లో విద్యుత్ చార్జీల పెరుగుదలపై సీపీఎం,సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎస్యుసిఐ తదితర వామ పక్ష పార్టీల నాయకులు వివిధ అనుబంధ సంస్థల ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచాడని విమర్శించారు. దీంతో 50 వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం ఎపి ప్రజలపై మోపాడని మండిపడ్డారు. సిఎం జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యుత్ చార్జీల పెరుగుదలపై వామపక్షాల పిలుపుమేరకు బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమానికి రాజశేఖర్ రెడ్డి మద్దతు పలకడం జరిగిందని గుర్తుకు తెచ్చారు.విద్యుత్ చార్జీలను పెంచి జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలను తుంగలో తొక్కాడని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెంచి రైతుల మెడలకు ఉరి తాళ్ళు బిగిస్తున్నాడని దీంతో వైసీపీ ప్రభుత్వం తనగోతిని తానే త్రవ్వుకున్నట్లే నని దుమ్మెత్తి పోశారు.మధ్యప్రదేశ్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్ 7 వేల 9 వందల రూపాయిలు ఉండగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 32 వేల రూపాయలకు ఎలా కొనుగోలు చేస్తుందని సీఎం జగన్ ను సూటిగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలకు వైసిపి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ప్రధాని మోదీ కి సీఎం జగన్ దాసోహమయ్యాడని తూర్పారబట్టారు.అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన ఆదాని సహా కడప జిల్లా షిర్డీ సాయి ఎలక్ట్రికల్ సంస్థకు లబ్ధి చేకూరే విధంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు.పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు వామపక్ష పార్టీల ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.ఆక్రమంలోనే ఈనెల 27 న నగరంలోని పాతఊరు విద్యుత్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యమంలో పాల్గొనాలని జాఫర్ పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను రోజురోజుకు పెంచుతూ ప్రజలపై ఆర్థిక పెనుభారం మోపుతున్నాడని సీఎం జగన్పై విరుచుకు పడ్డారు. వేలకోట్ల రూపాయలు ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈనెల 27 న వామపక్ష పార్టీలు చేపట్టిన విద్యుత్ ఉద్యమానికిఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి,నగర కార్యదర్శి శ్రీరాములు,సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏసురత్నం, ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లప్ప,శ్రీనివాసులు, బాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

టీడీపీ శ్రేణులకు సీపీఐ నేతలు సంఘీభావం

విశాలాంధ్ర-రాప్తాడు: చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్ పొడిగింపును నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష చేపట్టారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేట వద్ద టీడీపీ నేతలు చేస్తున్న రిలేదీక్షల్లో ఆమె పాల్గొని.. అదే వేదికగా తాను ఆమరణ దీక్షకు దిగుతున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు బయటకు వచ్చే వరకు తన దీక్ష ఆగదన్నారు. టీడీపీ శ్రేణులకు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జనసేన నాయకుడు భవాని రవికుమార్, సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదన్నారు. అందుకే ఆయన బెయిల్ పై కాకుండా క్వాష్ పిటీషన్ వేసి న్యాయపోరాటం చేస్తున్నారన్నారు. మరోవైపు స్కిల్ డెవలప్మెంట్ కారణంగా ఎంతో మందికి ఉపాధి లభించిందన్నారు. రాజమండ్రి జైల్లో ఆయన భద్రతపై సునీత అనుమానం వ్యక్తం చేస్తూ.. గతంలో ఎంతో భద్రత ఉన్న అనంతపురం జిల్లా జైలులోనే మొద్దుశీనుని హత్యచేసిన విషయాన్ని గుర్తు చేశారు. జైలులో ఎంతో మంది ప్రమాదక వ్యక్తులుంటారని.. అక్కడ చంద్రబాబుకు భద్రత ఎలా భద్రత ఉంటుందని ప్రశ్నించారు. నారా భువనేశ్వరీ, నారా బ్రాహ్మణిలు కూడా ఇదే విషయంపై ఆందోళన చెందుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం, ప్రజలకు అన్ని విషయాలు తెలియాలన్న ఉద్దేశ్యంతో తాను ఆమరణ దీక్ష చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. పోలీసులు కూడా దీనికి సహకరించాలని.. తాము శాంతియుతంగానే దీక్షలు చేస్తున్నామని చెప్పారు. మాకు ప్రాణాలంటే లెక్క లేదని.. చంద్రబాబు బయటకు రావడమే ముఖ్యమని.. ఆయన కోసం ఎంత వరకైనా పోరాడుతామన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చంద్రబాబు కోసం ప్రతి టీడీపీ కార్యకర్త రోడ్డెక్కి పోరాడుతున్నారన్నారు. పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు లాంటి వ్యక్తులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఆమరణ దీక్షలు చేస్తున్నారంటే.. అది చంద్రబాబుపై వారికున్న గౌరవం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా అరెస్టులు, కేసుల ద్వారా ప్రభుత్వం అణిచివేస్తోందని, చంద్రబాబు అరెస్ట్ కూడా ఇందులో భాగమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తానంటే..చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకే తెలుగుదేశం పార్టీతో కలసి పోరాటం చేస్తున్నట్టు వారు తెలిపారు.హిందూపురం పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీదేవి, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీనరసమ్మ, మాజీ ఎంపీపీ మాధవి, రామాంజినమ్మ , సుకన్య, సావిత్రి , పారిజాతమ్మ, బి.మంజుల తదితరులు ఉన్నారు.

అనంతను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-కూడేరు: పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, కూడేరు మండలంను కరువు మండలంలో ప్రకటించాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. సోమవారం కూడేరు లోని తాహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని, వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కూడేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతుల రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, రైతులకు ఉచితంగా పశు గ్రాసం పంపిణీ చేయాలని, విత్తనాలు, వ్యవసాయం మందులు, ఎరువులు 90% సబ్సిడీతో ఇవ్వాలని, పెండింగులో ఉన్న బిందు తుంపర సేద్యం పనులు 55 వేలఎకరాల్లో పనులు వెంటనే చేపట్టాలని,అదేవిధంగా కూడేరు మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు,ఇటీవల కాలంలో సిపిఐ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి పొలంలోని సర్వేనెంబర్ 11 లో భూ పోరాటం చేయడం జరిగింది, పోలీసుల ద్వారా వేసిన గుడిసెలను తొలగించడం బాధాకరమని,తక్షణం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించకపోతే మరల సిపిఐ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి పొలంలోని సర్వేనెంబర్11లో గుడిసెలు వేస్తామని పేర్కొన్నారు, ధర్నా అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తాహసిల్దార్ శేషారెడ్డి గారికి అందజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జే మల్లికార్జున, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోయ గోపాల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెరుగు సంగప్ప, రైతు సంఘం నాయకులు రమణ,సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప,సహాయ కార్యదర్శిలు నబి రసూల్,నారాయణప్ప. వెంకటేష్,వజ్రకరూరు సిపిఐమండల కార్యదర్శి, సుల్తాన్ మండల నాయకులు,ధనరాజ్, కాసిం, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శింగనమల : బుక్కరాయసముద్రం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి,నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామిలు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ను ద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు వెళ్లాలంటే రోడ్లు పూర్తిగా పాడైపోయి గుంతలతో నిండిపోయిందన్నారు, చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్లు కుంటలను తలపిస్తున్నాయని, రోడ్లు వేయలేని దుస్థితి నెలకొన్నదని పాలక పార్టీ నాయకులు రోడ్లు వేయాలని గుర్తు చేశారు. నిరుపేదలైన కూలీలు గుడిసెలు వేసుకుంటే వాటికి ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం శోచనీయమని గ్రామాలలో డ్రైనేజీలు కాలువలు చెత్త చెదారంతో పేరుకుపోయి రోగాలు ప్రబలుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, చేతి వృత్తిదారుల జిల్లా నాయకులు హరికృష్ణ, మండల సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ రావు, తిరుపతయ్య మండల కార్యవర్గ సభ్యులు, నాగేంద్ర, డి మధు, శివ ,ఈశ్వర్, సంజీవులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూర్: పంట నష్టపోయిన ప్రతి రైతుకు పంటలవారిగా నష్టపరిహారం అందించాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నానిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరు మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని, రైతుల తీసుకున్న రుణాలన్నీ రద్దు చేసి తిరిగి వారికి కొత్తలి లిరుణాలు ఇవ్వాలని ,పంటల వారీగా నష్టపరిహారాన్ని రైతులకు ఇవ్వాలని, కరువు సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి శ్రీకాంత, ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనుంజయ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శిలి వెంకటనారాయణ, నియోజవర్గం మహిళా సమైక్య శారద, ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి రాజు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి , బొమ్మక్క, ఓబులేసు, గోవిందు, నారాయణ, ఈశ్వరయ్య, గోపాల్ నాయక్, మధు, వెంకటేశు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరు మండలం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన ప్రతి రైతుకు పంటల వారీగా నష్టపరిహారం అందించాలని సోమవారం సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, పెద్దవడుగూరు సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ నాయకులతో కలిసి తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు నాయకులు హుస్సేన్ పీరా, లింగన్న, ఆదినారాయణ యాదవ్, రంగనాయకులు, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-శింగనమల: సిపిఐ ఆధ్వర్యంలో శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల సమస్యలపై సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ ఈశ్వరమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోలక్ష్మీ రంగయ్య, స్వర నాగప్ప, నారప్ప, శివ, రవి, నాగేశ్వర్ రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 26, సెప్టెంబర్ 2023

మాజీ ఎమ్మెల్యే అర్ధనగ్న రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ థియేటర్ ఆవరణలో జి.బి సుధాకర్ ఆధ్వర్యంలో బాబు కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న అర్ధ నగ్నంగా రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, త్వరలోనే కడిగిన ఆణిముత్యంలో బయటకువస్తారని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు నేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.బి. సుధాకర్, జమ్మలబండ భోజన్న, వీరజ్జనపల్లి జయ రామిరెడ్డి, రొల్ల మాజీ జెడ్పిటిసి పాండురంగప్ప, మడకశిర మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, క్రిష్టప్ప, రామాంజనే యులు, గుడిబండ మాజీ వైస్ ఎంపీపీ తిప్పేస్వామి, మారేగౌడ్, దీన్నేహట్టి మహాలింగప్ప, మరిసిద్ధప్ప, లోకేష్, తిప్పేస్వామి, నాచేపల్లి ఉష, డ్రైవర్ రామకృష్ణ, విరుపాక్షప్ప, పలువురు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు సీపీఐ మద్దతు

-చంద్రబాబు అరెస్టు అక్రమమని నినాదాలు - జగన్ పాలనలో అన్ని వర్గాలకు ఇక్కట్లు

విశాలాంధ్ర-కదిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పట్టణంలో టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం రిలే నిరాహార దీక్షకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్ష సాదింపు చర్యలకు పాల్పడం శోచనీయ మన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నిజా యితీ పరుడైన చంద్రబాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టారని ఆరోపించారు. ఎలాంటి అవినీతి మచ్చలేని చంద్ర బాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని దేశం లోనే అన్ని రాజకీయ పార్టీలు కూడా ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపడానికి సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్.ఎస్.ఎస్. దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్. కే.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్‌నాయక్‌లు మాట్లాడుతూ పట్టణ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతంలో అవసరాలు వాటిపై సామాజిక అవగాహన కలిగేలా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాములు ఉంటాయని తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజంలోని సమకాలిన పర్యావరణాన్ని అన్ని అనుసరించి ముందుకు వెళ్లాలన్నారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కళాశాల ఆవరణలో 30 మామిడి మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు త్రివేణి, చిట్టెమ్మ, షమీముల్లా, కిరణ్ కుమార్, పావని, భువనేశ్వరి, ఆనందు, హేమావతి, స్వామి తదితర అధ్యాపకులు, బోధనేతర బృందం పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడం దారుణం

రాష్ట్ర ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత
నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర - అగళి : తన పరిపాలనలో నిస్వార్థంగా రాష్ట్ర ప్రజలశ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన చంద్రబాబు నాయుడిని ఎలాంటి తప్పులు లేకపోయిన రాజకీయ కక్షతో అరెస్టు చేయడం దారుణమని నియోజకవర్గ ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారధిరెడ్డి పేర్కొన్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం మండలంలోని ముత్తెపల్లి గేట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర అగలి శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంకు చేరింది. అక్కడి నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు 10కిలోమీటర్ల మేర మడకశిర నియోజక వర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో నారా చంద్రబాబు కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని అర్చనలు ప్రత్యేక పూజలు జరిపించారు. నారా చంద్రబాబు నాయుడు త్వరగా కడిగిన ముత్యంలా బయటకు రావాలని శ్రీ దత్తఆంజినేయ స్వామిని ప్రార్థించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఇంటికి వెళ్లి ఆర్టీసి బస్సు లో ఉన్న ప్రయాణికులకు కరపత్రాలను నాయకులు, కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగలి జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి జయన్న మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు బసవరాజు, నరసింహప్ప, టీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, యూనిట్ బూత్ ఇంచార్జు సర్పంచ్‌లు నింగరాజు, నరసింహా మూర్తి, ఎంపీటీసీ చంద్రప్ప, మాజీ సర్పంచ్లుమాజీ ఎంపీటీసీలు, పంచాయతీ అధ్యక్షులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీల అరెస్టు అప్రజాస్వామికం

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్

విశాలాంధ్ర-ధర్మవరం: అంగన్వాడి అరెస్టులు ప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, జిల్లా కమిటీ సభ్యులు అనిల్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు నిరంజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అంగన్వాడిలు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై శాంతియుతంగా విజయవాడలో మహాధర్నా నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వకుండా, అమానుషంగా ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు, విజయవాడ చేరుకున్న వారిపై అరెస్టులకు పాల్పడటాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుంది అని తెలిపారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రగల్ బాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను మరిచిపోవడం సమంజసం కాదని వారి హితవు పలికారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 29వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదర్శన కాణిపాకం గోల్డెన్ టెంపుల్ కంచి దర్శన నిమిత్తం ధర్మవరం ఆర్టీసీ డిపో ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ మోతిలాల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ ఉదయం ఐదు గంటలకు లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని రానుపోను ఛార్జీలు రూ.1,600లు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో గానీ రిజర్వేషన్ సెంటర్లో గానీ టికెటు రిజర్వు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సెల్ నెంబర్ 7382860947కు సంప్రదించాలని తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ..
గోరంట్ల విద్యార్థినిల ఎంపిక

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఆట పోటీలలో పాల్గొని నియోజకవర్గ పోటీలకు ఎన్నికై.. గత 16వ తేదీ 19వ తేదీలలో కొడిగిన హళ్లిలో జరిగిన నియోజకవర్గ వివిధ ఆట పోటీల నుండి జిల్లా స్థాయి ఆట పోటీలకు ఎంపికయ్యారని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల క్రీడా ఉపాధ్యాయురాల్లు సూర్యనారాయణమ్మ యమున తెలిపారు. వంద మీటర్లత్రో బాల్ అండర్ 14 విభాగంలో కళ్యాణి, అండర్ 14 విభాగంలో బాల్ బాడ్మింటన్‌లో హేమ శ్రీ, పల్లవి, శ్వేత, అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ హై జంప్, త్రో బాల్ లో పళని శ్రీ, అండర్ 14 విభాగం లో టెన్నికాయిట్ లో గుణప్రియ, అండర్ 14 లో బ్యాట్ మిటన్ సింధు శ్రీ, అండర్ 17 విభాగంలో బ్యాట్ మిటన్లో జోష్ణ, అండర్ 17 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్‌లో పూజిత, అదేవిధంగా అండర్ 17 విభాగంలో త్రో బాల్ మరియు బాల్ బ్యాడ్మింటన్ లో దీపిక ఎన్నికైనట్లు తెలిపారు. క్రీడా ఉపాధ్యాయురాలు యమున, హెచ్ఎం మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయడంతో పాటు ప్రశం సా పత్రాలు అందజేసి సత్కరిస్తామని తెలిపారు. దేశస్థాయి ఆట పోటీలకు ఎన్నికై మంచి పేరు తేవాలని కోరారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పుట్టపర్తి నియోజకవర్గంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అండర్ 14 అండర్ 17 క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించనున్నట్లు వెంకటేష్ రామకృష్ణ తెలిపారు. త్రో బాల్ కో కో కబాడీ అథ్లెటిక్స్ బ్యాట్మింటన్‌లలో ఈ పోటీలను జరుగుతాయన్నారు. మంగళవారం బాలురకు బుధవారం బాలికలకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు అభినందన

విశాలాంధ్ర-పరిగి: జిల్లాస్థాయి విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజు అభినందించారు. మాట్లాడుతూ కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు మహమ్మద్ అలీ, మహమ్మద్ తన్వీర్, యూసుఫ్ ఖాన్, నిత్యశ్రీ, ముదుసిరా, వంశీ, హేమంత్ కుమార్ లు రన్నింగ్ రేస్, షాట్ పుట్, సాఫ్ట్‌బాల్, స్లో వాకింగ్ తదితర క్రీడలలో విజేతలుగా నిలిచారన్నారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజు ప్రశంసాపత్రాలు అందించారు.

డ్రైనేజీ నిర్మాణం చేపట్టండి..

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక మడకశిర రోడ్ వైఎస్ఆర్ సర్కిల్ నుండి రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా పాడైన డ్రైనేజీ వల్ల వర్షపునీరు, మురుగునీరు రోడ్లమీదకు, ఇళ్లలోకి ముంచెత్తుతున్నదని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పరిపాలన అధికారికి స్థానికులు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, రామకృష్ణ, రవి, హనుమంతు, ముత్యాలమ్మ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు అరెస్టు

▸ మాజీ ఎమ్మెల్యే బి.కే పార్థసారథి

పాదయాత్ర చేస్తున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సోమందేపల్లి: రాబోయే ఎన్నికలలో వైసీపీ పార్టీ ఓడిపోతామని భయంతోనే ముఖ్యమంత్రి జగన్ చంద్రబాబు అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో గల శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి దేవాలయం నుండి మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి ఆలయం వరకు సోమవారం బి కే పార్థసారథి ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ సంపాదనలో 16 నెలలు జైలు జీవితం గడిపిన ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ నిధుల దుర్వినియోగమైనయని అభూత కల్పన చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేశారని తెలియజేశారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవలసి ఉండగా దానిని మరచి ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నాడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని వైసీపీ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కురుబ కృష్ణమూర్తి, మునిమడుగు వెంకట రాముడు, కడపల్లి రమణప్ప, తలారి చలపతి, ఎస్ ఆర్ వేణుగోపాల్, మండల కన్వీనర్ సిద్ది లింగప్ప, రామకృష్ణప్ప, భాను కీర్తి, సంజీవరెడ్డి, అనసూయమ్మ, సుబ్బరత్నమ్మ, నాగమణి, అశ్వర్త నారాయణ, హరికృష్ణ, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నాయకులకు నోటీసులివ్వడం సిగ్గు సిగ్గు..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 26వ తేదీన విజయవాడలో ఏఐఎస్ఎఫ్ తలపెట్టిన మహాధర్నాను అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోలీసుల ద్వారా నోటీసులు ఇవ్వడం సిగ్గు సిగ్గు అని తెలిపారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సకల రాజా అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థుల, యువతీ, యువకుల, నిరు ద్యోగుల హక్కులను కాపాడుకునేందుకే ఏఐవైఎఫ్ నడుముకట్టిందని తెలి పారు. ఇలా ముందస్తు నోటీసులకు కేసులకు భయపడేది లేదని, పోరా టాలు జరిపి మా సమస్యలను పరిష్కరించుకుంటామని తెలిపారు. అదే విధంగా పోలీస్ ఎస్ఐ మెయిన్సుకు రెండు నెలలు గడువు ఇవ్వాలని, ఎత్తు కొలతలతో తేడాలు సవరించి మళ్ళీ కొలచాలని తెలిపారు.

ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సవిత..

● సిపిఐ, జనసేన మద్దతు..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ టీడీపీ కార్యాలయం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆమెకు మద్దతుగా నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి సిపిఐ, జనసేన పార్టీలు జై భారత్ జై భీమ్ పార్టీలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు నిరాహార దీక్ష మానుకొని లేదని, వైసీపీ నాయకుల చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి నిజాయితీపరులైన తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కూడా అక్రమంగా కేసులు బనాయించి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాబోయే ఎన్నికలలో భయభ్రాంతులను గురిచేయడానికి పార్టీ అధ్యక్షుని ప్రధాన కార్యదర్శిని ఇబ్బందులకు గురి చేస్తే నాయకులు, కార్యకర్తలు భయంతో బయటకు రాకుండా ఉంటారనే ఉద్దేశంతోనే పార్టీ అధ్యక్షుని కావాలనే సిఐడి కేసులో ఇరికించి బెయిల్ మంజూరు కాకుండా శతవిధాల ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడే పరిస్థితి లేదని ఆమె తెలుపుతూ ప్రజలకు అండగా ఉంటామని ఆమె తెలిపారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది. విపరీతమైన ధరల మోతతో సామాన్యుడు అల్లాడిపోయే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, నవరత్నాల పేరు మీద అనేక దోపిడీలకు ప్రభుత్వము తెరలేపిందని, ప్రకృతి లభించే వనరులను కూడా దోచుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, అందువలనని ఎన్నికలలో గెలవడానికి ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని తెలిపారు. సిపిఐ నాయకులు, జనసేన నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

27న కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర-పుట్టపర్తి: పెంచిన విద్యుత్ చార్జీలు తగించాలని, స్మార్ట్ మీటర్లు, ఉపసంహ రించుకోవాలని కోరుతూ ఈనెల 27న సీపీఐ,సీపీఎం రాష్ట్ర పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉదయం 10:00 గంటలకు ధర్నా నిర్వహిస్తామని, జిల్లావ్యాప్తంగా సిపిఐ, సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థికి చికిత్సకు ఉపాధ్యాయుల సాయం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలోని శ్రీ రవీంద్ర విద్య నికేతన్ పాఠశాలలో చదువుతున్న దాసరపల్లి గ్రామానికి చెందిన మనోహర్ ఇటీవల అనారోగ్యం బారినపడి బెంగళూరులోని రామయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా మనోహర్ చికిత్స నిమిత్తం ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో రూ.1,21,470లను సహాయంగా అందించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాజు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జల దీక్ష

విశాలాంధ్ర-పుట్టపర్తి: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోమవారం చిత్రావతి నదిలో జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 రోజులుగా టీడీపీ శ్రేణులతో పాటు ప్రతిపక్షాలన్నీ రోడ్డుపైకి వచ్చి పోరాడుతున్నాయంటే ప్రభుత్వం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును కేవలం రాజకీయ పక్షాలు లేకుండా ప్రజలంతా ఖండిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదని ఆయన ఎంతోమందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా చేశారని అందుకే వేలాదిమంది ఇతర ప్రాంతాల్లో మంచి ఉద్యోగాలు చేస్తున్నారని, ఇది చంద్రబాబుకు ఉన్న క్రెడిబిలిటీ అన్నారు. చంద్రబాబు అరెస్టుతో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామన్న భావనలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్ప చౌదరి, నాయకులు బొమ్మయ్య, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడిని విడుదల చేయాల్సిందే..

● అంతవరకు మా పోరాటాలు ఆగవు

● మాజీ ఎమ్మెల్యే సూరి అనుచరులు

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంతవరకు మా పోరాటాలు ఆపమని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ (సూరి) అనుచరులు, అభిమానులు అయినా చిగిచెర్ల అరవింద్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, డిష్ రాజు, తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు చంద్రబాబును విడుదల చేయాలంటూ పోస్ట్ కార్డులను రాష్ట్రపతికి స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలోని పోస్ట్ బాక్స్‌లో వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అరెస్టు చేయడం, దౌర్జన్యం చేయడం తగదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఈ పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేంతవరకు దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా చంద్రబాబు నాయుడు న్యాయస్థానాలలో గెలిచి కడిగిన ముత్యంలా బయటికి వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాప్తాటి రాము, నబి రసూల్, దుస్సా కృష్ణ, కొండ శీన, దస్తగిరి, లక్ష్మీనారాయణ, గంధమనేని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

1న ఉచిత ఈసీజీ, బీపీ శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయినగర్‌లో గల స్పందన హాస్పిటల్‌లో అక్టోబర్ ఒకటో తేదీ ఆదివారం "ప్రపంచ గుండె దినోత్సవం" సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా ఈసీజీ, బీపీ శిబిరవం నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో గుండెపట్ల అన్ని వయస్సుల వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యుల సలహాలు పొంది, మంచి ఆరోగ్యం పొందాలని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరంలో ఆక్సిజన్ శాతం" హై ఎండ్ మోనిటర్"తో చెకప్ చేయబడునని తెలిపారు. సమస్య ఉన్న వారికి తప్పని సరిగా వైద్య సలహాలు ఉచితంగా అందిస్తామని తెలిపారు.

29న గరుడోత్సవం..

▸ చెన్నకేశవస్వామి ఆలయ ఛైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 29వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌదయ్య, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే ధర్మవరం పట్టణంలో కూడా గత కొన్ని నెలలుగా ఈ గరుడోత్సవ కార్యక్రమాన్ని పౌర్ణమి రోజున నిర్వహించడం జరుగుతోందన్నారు. దాతలు, అర్చకులు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా నిర్వహిస్తున్నామని, గరుడ సేవ దాతలుగా బంఢ్లపల్లి రఘునందన్ కుమారులు రంగనాథ్ శ్రీనివాసులు వంశీకృష్ణ (సిద్ధి వినాయక స్టీల్స్) వ్యవహరిస్తారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు అధిక దిగుబడులు ఇవ్వాలన్న తలంపుతోనే ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

పాఠశాలలలో పరిశుభ్రత చర్యలు చేపట్టండి

▸ ఎంఈఓకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల కేంద్రంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు కంపచెట్లు ఎపుగా పెరిగాయి.. వర్షాలు పడుతుండడంతో అందులోకి పాములు చేరుకోవడంతో రెండు రోజుల కిందట ఆరవ తరగతి చదువుతున్న షాహినా అనే అమ్మాయి పాముకాటుకు గురై అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని, ఈ నేపథ్యంలో సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న కంపచెట్లను, పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించి విషపురుగులు సంచరించకుండా పాఠశాలలో పరిశుభ్రత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సోమవారం మండల విద్యాశాఖ అధికారి, ఆ పాఠశాల హెచ్ఎంకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, శ్రీరాములు, లింగప్ప,ఆదెప్ప,వెంకటనారాయణ పాల్గొన్నారు.